# అబద్ధాల బండీ

మట్టి బండీ అని గొప్పనాటకమున్నది. అదినాల్గవ శతాబ్దంనాటి పరిస్థితులను చెప్తుంది అంటే అనాడే కుక్కపిల్లా, అగ్గిపుల్లా కావేవీ కవితక సర్హం అని తెలుసన్న మాట అందులో విప్లవమున్నది శాంతగంభీరుడైన నాయకుడు చారుదత్తకొడుకు మట్టిబండీలాగుతూ కథ మొదలౌతుంది యెదురింటి భాగ్యశాలి బిడ్డ బంగారుబండిలాగుతూ కంటబడితే, బంగారుబండి కావాలంటాడు దత్తకొడుకు విప్లవాన్ని దాచి వుంచి శకారుడనే హాస్యగాని స్వభావం క్రూరత్వం వర్ణిస్తూ నాటకకర్త తన ప్రతిభను చూపాడు ఆమట్టి బండీ అనేనాటకం అనువదించబడి ఖండాంతరాలకు వెళ్ళగలిగింది దత్తాకొడుకు బంగారుబండి లాగుతుండగా నాటకం ముగుస్తుంది.

అద్దెయెక్కువచేశారా? రిపేర్లు చేయించలేదా? రజనీ? ఇల్లుఖాళీచేస్తున్నారా? దాకు తెలియదే పిల్లలకు బడిదూరమనా? షాపింగ్‌కి వెళ్లాలంటే బస్‌లో వెళ్లాలనా? బస్‌స్టాప్ దూరమనా? మునుపు ఆటో డ్రైవరు వూళ్లోకి వదిహేను అడిగేవాడు యిప్పుడు పాతిక ఖచ్చితంగా తీసుకుంటున్నాడు పోనీ నలుగురం కలిసి వెళ్దామంటే కలిసికట్టుగా రారు. ఇల్లుదొరికిందీ? యెక్కడా? మేమూ మారాలని చూస్తున్నాం బోర్‌వెల్ నించి నీళ్లు టాంకులోకి యెక్కటంలేదు తరుచూటాంకర్ని పిలవాల్సివస్తున్నది. అని యెదురుగాఫ్లాట్‌లో వుంటున్న పావన ప్రశ్నలేసింది.

అవేవీ కావు పావనా! నీకు విజన్‌బాగాలేదు అద్దాలు ధరించు అంటే వినవు నామర్దా. అప్పుడే నా అంటావు ముప్పై

యెనిమిదేళ్లే అంటావు ఇంకో రెండేళ్లు వెళ్లాకయెలాగో వేసుకోవాలి తప్పదు అంటావు చత్వారమే రాక్కర్లేదు విజన్‌లో లోపం ఉన్నప్పుడు వేసుకోవాలి అదిచిన్నప్పుడే రావచ్చు, చిన్న పిల్లలు కళ్ళజోడు పెట్టుకోటం లేదూ కొంతమంది అందంగా కనబడాలని గూడా పెట్టుకుంటారు నీలికళ్లజోడు ఫాషన్ చాలా సేపు చూసినా యెదుటివారికి తెలియదు పెద్దవెలురికితట్టుకో లేకా, యెండ భరించలేక గూడా రంగుకళ్లద్దాలు వాడతారు ఇది బండీమేగానీ. దీన్నిండా నింపుతున్నది సామానుగాదు పావనా. అబద్ధాలు మేము యిల్లుమారటంలేదు ఇల్లుచాలా సౌకర్యంగావున్నది రజని నింపుతూనే అన్నది.

ఇంకాచాలా జాగావున్నదే ఇంకా వున్నాయా?

ఉన్నాయి, ఉన్నాయి పోగుచేసి తట్టతో తెచ్చిపోయాలి వీ ఉన్నప్పుడల్లా చిమ్మిపోగుపెడుతున్నా.

నేను గూడా సాయం పట్టనా?

అలాగే అలాగే అంతకంటేనా విసుగెత్తేదాకా సాయపడచ్చు ఫోన్ చేసి మరీరా.

నువే చేయి చేసుగానే వచ్చేస్తా లోపలి కెళ్ళిపోయింది పావన,

ఇల్లు నిశ్శబ్దమైంది మగడు ఆఫీసుకి పిల్లలు బళ్లకి పరుగెత్తారు అత్తగారు భోజనం చేసిగోవింద నామాలు చదువుతూ నిద్రకొరిగింది విస్తాట్లో భోంచేసి విపరిపారావేసి అది మళ్లీ ముట్టడే వో రామా! అని దేవుని సైకాలజీగానం చేస్తూ మంచినిద్రలోకి జారింది, మామగారు తనబెడ్‌రూమ్ తలుపులు

మూసుకుని క్రైమ్‌నావెల్ యెంజాయ్ చేస్తూ నిద్రకుపడి వుండాలి,

పావన తలుపుమూసి, తాళం చెవి తిప్పి, స్లిప్పర్సు యెక్కించుకుని, చప్పుడు కాకుండా మెట్లుదిగి యెదురింటికి నడిచింది తలుపుతీసే వున్నది రజని పక్కగా చిన్నపూలతట్ట రజని అల్మరలు పాత పుస్తకాలూ దులుపుతూ అబద్ధాలు కొంగులో పట్టి తెచ్చి పూల బుట్ట నింపుతున్నది,

రా, రా. పావనా! నీ అంతట నీవే వస్తావే మీ అత్తగారేమను కుంటుందోనని నేను ఫోన్ చేయలేదు,

బాగానే వూహించావు కరెక్ట్ హరిగోవిందా హరిగోవిందా! అని వోవేపు భగవన్నామస్మరణచేస్తూనే సాధిస్తూనే వుంటుంది అత్తగారు జపమాల తిప్పుతూనే, కోడలా? వంట్తైందా? నాకు శోషవస్తున్నది యెప్పుడో పొద్దున్నే యిన్ని టీ నీళ్లుపోశావు మీ మామగారికి నిష్ఠా౯ణ వచ్చింది, పడుకున్నారు మాయిద్దరి మొహానా పారేసేదేదో పెందరాళే పారెస్తే నయంగదూ. పేగు లరుస్తున్నాయి హరేరామ హరేరామ, రామరామ హరేహరే: అలా జపమూ సాదింపూ పారలల్‌గా నడుస్తాయే, చాలా బోగు పెట్టావే రజనీ! యెన్నేళనించీ బోగు చేస్తున్నావూ నంబర్ వేయకపోయావూ బోగుమీదా డేట్ వేస్తేయింకాబాగు.

వేశానోయీ! అన్నది బుక్ దులుపుతూ ఒకటాజా అబద్ధం కిందబడింది అది తీసి బుట్టలో పడేసింది రజని,

యేదీ మొదటిది విందాం చిన్నదా పెద్దదా, వచ్చిదా? వండుదా? తడికపెట్టినట్టున్నదా? గోడపెట్టినట్టున్నదా అనడిగింది వవ్వుతూ.

రజనీ నవ్వింది, వ్రిశ్న లేయటంగూడా చేతగావాలి అన్నాడో గుడుపుగారు బాగా వేశావు అబద్ధాలఫీల్డ్‌లో వాడాల్సిన టెక్నికల్ వర్డ్స్ వాడావు అనుభవం వుండి వుండాలి.

వున్నదిలే నాసంగతి తరవాత మొదలెట్టూ టైమేదీ: కోవాలిమళ్లా కొడలా కోడలా కొడుకు పెళ్లామా అని కలవరిస్తూనే వుంటుంద త్తగారు.

మొదటి వచ్చిది, పెళ్ళిలో నమ్మకంలేదు అతంతు డబ్బు ఖర్చు చేయిలచటానికీ, డబ్బుగుంజటానికీ తప్పితే దేనికి లాభిస్తున్నది అతంతు లేకుండానే నేను నమ్మకంగావుండి, విశ్వాసంగలిచి, చేదోడు వాదోడుగా వుండగలను అన్నది రజని

అయితే అట్టి తతంగం యెగ్గొట్టాడంటావా వచ్చిదని పురిల్ చేయాలి ఆపద్ధర్మంకింద అబద్ధమాడాడే వారి జాక్షులందు వైవాహికములందు ప్రాణవిత్తమాన భంగమందు, చలిత గోకులా గ్రజన్మ రక్షణమందు వచ్చి అబద్ధం ఆడచ్చు అఘము బొందదధిప: అన్నాడు ఎపిక్‌రైటర్ నీపుచాలా నిందలు, నిష్టూరాలూ పడి మతుపురాక అంటున్నావేమో సంఘమూ మెచ్చదనుకో, గౌరవించదు. కొంత సింపతీ చూపుతూనే అడిగింది పావన.

నువ్వు వేరేపాయింట్స్ యెత్తుకున్నావు వాటికి వేరే జవాబులున్నాయి అని కూచున్నాది రజని.

అల్ రైట్ ఆన్సర్ టు ది పాయింట్ నమ్మలేను.

అజ్ఞానమ్ము బలికిన ఆదర్శవాది, తన వారికి మాచెస్ ఫిక్స్ చేసి, వెడ్డింగ్స్‌కి అటెండైనాడు గూడాను పోనీ అది ఆత్మీయత అని సరిపెట్టుకుందా మనుకుంటే మొనేటరీ హెల్ప్ యిచ్చాడు. విందులు ఫోటోలు అరేంజ్ చేశాడని ఋజువైంది అలాగే మిత్రులని గూడా ఆదుకున్నాడు, ఈ వచ్చి అబద్ధం వెనకాల రహస్యమేమిటన్నీ, అంజనం వేసి చూసి చెప్పగలిగి నామెగ్ని మెప్పించా పిత్రార్జితంలో లాప్రకారం నేనులాగే వీలు లేకుండాను తన అర్జనలో గూడా తనకు యివ్వాలనిపించి నంతే యివ్వదలచాడని అంజనం చెప్పింది

పావనకి బాగా నవ్వు వచ్చినవ్వింది.

ఇంకా నీ అనుమానంతీర్చాలంటే చెప్పగలను అలాతను వెడ్డింగ్స్ ఫిక్స్‌చేయటమేగాక, నన్ను గూడా ఫిక్స్‌చేయటంలో పాల్గొనమన్నాడు వరుడు తన రిలేటివ్, వధువు నారిలేటివ్ నేను వీరియోగ్యత రికమెండ్ చేయుగానే వెడ్డింగ్ ఫిక్స్ ఔతుందిట తాకంత పవర్‌వున్నదిట నమ్మించాడు. పావన నవ్వుతూనే అడిగింది సమయించిక్కిందని నువ్వు అతని ఆదర్శం గుర్తు చేసి నిలేయలేదూ?

ఆవేడుకా అయిపోయింది దానికి జవాబిచ్చి సమర్థిచుకున్నాడు.

యేమని? యెలా?

తనకు నమ్మకం లేదన్నాడట తనకాతంతు అక్కర్లేదన్నాడట పెళ్లిచేయమని అడిగేవారి కాతంతులో నమ్మకమున్నదిట ఆతంతు జరగనిదీ వారు సంఘంలో జీవించలేరుట పిల్లల్నికన

లేరుట పిల్లల్ని సమాజంలో ఉన్నవారు టీజ్ చేయచ్చుట అందుకనివారికి బంగారుబాట నేనువేసి తంతు జరిగేట్టు చేయాలిట ఇప్పుడైనా వచ్చిందని ఒప్పుకోవా?,

ఒప్పుకుంటాలే నీకులోపల గాయం నయంగాక పచ్చిగానే ఉన్నది అని సానుభూతి చూపింది పావన,

రెండోది చెవప్పా నేనూ నావి చెప్తాలే అవిమరో రకం విగుహ్యందదాతి పృచ్ఛాతి అని స్నేహధర్మం అన్నాడు కివి నేను నీఫ్రెండునే.

రెండోది యింకా ఘోరం,మొదటిదేనయం.

యేమిటా ఘోరమైన అబద్దం మిస్టీరియస్‌వేలో అంటున్నావు కుతూహలంబయ్యేడిన్ అని నవ్వించింది పావన,

దేవుడు లేడు అని వాదించి ఆటలేకితనం చూపుతూ ప్రూవ్ చేశాడు. అవాదనా అబద్దమే తాను నమ్మకం గలవాడని తేలింది, నన్ను నాస్తికురాల్ని చేయాలని అలా అన్నాడనుకున్నా,

ఉన్నాడని ప్రూవ్‌చేయలేదూ నువ్వు అతనికి నమ్మకమున్నదని యెలాతేలిందీ?

శివునికి గుడి కటించి, శివలిగాన్ని స్థాపించేందుకు పదివేలడాప్ర్స్యియివ్వటమేక వస్తుసముదాయము సప్లైచేయటమేగాక దూప నిత్యదీవ నైవేద్యాలకు ఒక అర్చకుని కుదర్చటమేరాక చిన్న క్వార్టర్సు గూడా కట్టించి యిచ్చాడు దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారి మెచ్చుకుంటూ యిదంతా చెపితే తెలిసింది అన్నది నవ్వుతున్నది గాని బాధగానే అన్నాది.

అందుకేనమ్మే వారుంటే యేమైనా నమ్మించవచ్చునని రామకృష్ణకవి రాయలుతో అన్నాడుట ఔమైంది పోవాలి. అంలూ వాచీ కన్పట్టు చేసింది పావన పదినిమిషాలలో ముగించ గలిగిన మంచి అబద్ధముంటే చెప్పు విని పోతా.

పోనీద్దూ పదినిమిషాలలో ముగించలేనేమో,

గబగబా కానీ అని ప్రోత్సహించింది పావన

నీయిష్టం బోరె త్తచ్చు

యే త్తదులే మొదలేట్టేయ్.

అంతా అయాక పెద్దరంతైందని, అన్ని అవమానాలకు బాధలకు, ఒడిదుడుకులకూ తట్టుకుంటూ పోతుంటే తనమాతాజీ రిపెంజ్ అయిందనీ, విలువైన మనిషిని నిరసించి యింటికి తెచ్చుకోకపోతిని, తెచ్చేవాడేమో, తేవద్దన్నాను అని కుము లుతూవుంటుందిట చింకిచాటంత మొహంచేసుకుని. యిపుడే మనదు మా అమ్మ అని బురిడీ వేసి తీసికెళ్లారు నువ్వుచెప్పి నట్టు పావనా! నమ్మేనారుంటే యేమైనా నమ్మించ వచ్చు అదీనమ్మాను అత్తగార్ని సేవించి తరిద్దామనుకున్నా, కాని కొడుకు కనుమరుగు కాగానే, అత్తగారు నిజస్వరూపం చూపింది. వంటలోనూ పనిలోనూ యిరికించేసింది ఇంటోపిల్లా పెద్దా రిలెటిక్స్, ఫ్రెండ్కలిపి యిరవైయేడు నక్షత్రాలంత మంది వున్నారు.

వంటచాలా బాగున్న భ్రమరాంబ పెద్దమ్మా కోడల్ని పంపేయకు అని హాస్యాలాడుతూ సందుచిక్కగానే యెగతాళి చేస్తూ బాగా హర్ట్చేశారు ఆచారాలు మర్యాదలూ వేరుట అత్త

గాడు సరైన నడత కలుపుగోరుతనం, పూసుకుతిరగటం నేర్పు సాగేవ్పటికి ఆవిడ రిపెంట్ అయిందనేది అబద్ధమని తెలిసిపోయింది చేతికింద మనిషికావాల్సి వచ్చిందిగా బోలునన్నిచ్చి వుంచి ఆడిద్దామనుకున్నది అత్తగారనుకునా నేర్పుగాతప్పించుకొచ్చా. అని చెప్పానవ్వ లేకపోయింది.

నీ పేషన్స్ మెచ్చాలి రజనీ అది అబద్ధమేగాక మోసం గూడాను టైమైంది, అంటూనే పరుగుతీసింది పావన.

మరునాడు పావన పటోరీలు కుట్టటం చూపమని జాకెట్టు గుడ్డా, పటోరీలసీసా సూదీదారం తెచ్చింది ఆకుపచ్చ బ్లౌజ్ పీస్,

ఒకటి కుట్టిచూపితే చాలు రజనీ! నేసందుకోగలను.

రజని గుడ్డను ఫ్రేములో బిగించి చూపుతున్నది. అవతలి వీధిలోని అరుణా అపార్ట్‌మెంట్‌లో వుంటున్న తార వచ్చింది కూచుంటూ అన్నాది.

యేంచేస్తున్నారు గృహిణు లిద్దరూ అత్తవారిని ఆడిపోసుకుంటున్నారా.

ఇలాచాపమీద దగ్గరసాకూచో తారా పటోరీకుట్టటం నేర్చుకుంటున్నాను అత్తవార్ని ఆడిపోసుకోటం లెదుతారా అబద్ధాలన్ని పోగుచేసిబండిలో పోస్తున్నాము నీవుగూడా పోగుచేసి తెచ్చిపోయ్యొచ్చు ఇంకా చోటున్నది ఒకరాజుబండీ అందమైనది రెండుగుజ్జాలు లాగుతున్నది తారకు చూపించింద అది గోడవారగా వున్నది,

బండి చాలా బావున్నది వాహాండ్‌బాగ్‌లో ఉన్నవి గూడా పోస్తా కిందకిదిగి చెత్తకుండీలో పోయాలనితెచ్చా కాని చూస్తే కుండీ లేదు మరో చోటికి మార్చినట్టున్నారు. తార తన సంచీజిప్ విడదీసి తాను తెచ్చినవీ అబండీలో పోసింది.

మా అన్న కి అందమైన పెళ్లామేవచ్చింది. అత్తగారిపేరు మంగక్క పెళ్లానికి మా అన్న అందమైనవీ లేటెస్టువీ నగలు కొని బెట్టాడు పెళ్లినాడు మా అమ్మ నగలు రెండు పెద్దవి, గజ్జల వడ్డాణం. వంకీలు పెట్టాడు శ్రావణ పట్టీ యివ్వాలని కట్టదండ యిచ్చాడు పండగనాడూ వ్రతము, నోమూ చేసుకున్నప్పుడు వదిన పెద్దనగలు పెట్టుకునేది వదిన చెల్లి పెళ్లివచ్చింది పిలిచారు వెళ్లాము వదిన నగలు తెచ్చుకున్నట్టిగుర్తు. పెళ్లికాగానే నేను అన్నావచ్చేశాము వదినపదహారురోజుల పండగజరిపి వస్తానని వుండిపోయింది నెగముగియువస్తుండగా న్యుమోనియా వచ్చిపోయింది ఫోన్‌చేయచ్చు మంగక్క చేయించలేదు యెందుకో ఉత్తరం వడేయించింది అన్న ఢిల్లీనించి వెళ్లాలి నేను మాఅత్తవారి ఊరు వెళ్లాను అన్న శలవు పొంది వెళ్ళేప్పటికి ఆలస్యమైంది అంత్యక్రియలు ముగిసినై.

ఫోన్ చేయించకపోయారా అత్తగారూ రిజైన్ చేసన్నా వచ్చే వాడినే చూపులందేవేమో. అని దుఃఖించాడు అన్న.

మంగక్క అత్తగారు పెద్దగా యేడిచింది. కూతుర్ని అపస్మారకస్థితి వర్ణించింది.

తెలివి ఉన్నంతసేపూ నిన్నేతలుచుకున్నది నాయనా నాకు చేతికింద మనుషులేరీ? ఇద్దరేబిడ్డలు మొగుడు లేడు

అన్నిటికీనేనే పరుగెత్తాల్సివచ్చింది అని బలవలు వలవల కల్పించి అభినయిస్తూ యేడిచింది మంగక్క.

పోనీయండి ఋణం తీరిందిగా బోలా వెళ్ళిపోయిండి మీరు చేయగలింది చేశారు నాభార్యకు నేను పెట్టిన నగలిప్పిస్తే పోతాను కలవులేదు అన్నాడు అన్న.

యెక్కడున్నాయి అన్నీ పోయాయి దానికోసం హాస్పిటల్ చుట్టూతిరుగుతూ, యింటిపనీ వంటపనీ చూసుకోవాల్సి వచ్చింది. దానికి విషమించినప్పుడక్కడే వుండిపోయాను వాళ్లు డిశ్చార్జ్‌చేసితీసుకు పొమ్మనే సమయానికి తెల్లవార వచ్చింది బండిలో పడుకోబెట్టియింటికి తెచ్చుటని చూస్తేయిల్లు దోపిడీకి గురైంది నావీపోయాయి గాడ్రెజ్ బీరువాయే తాళాలు నా కొంగునేవున్నాయి సొమ్ము కూతురూ పోయారు దక్క లేదు, యెన్నిటి కోసం గొంతుబొంగురుపోయేట్టు యేడవను కూతురు కోసమా, సొమ్ముకోసమా? రెండో అల్లుడు సాయానికి రాలేదనా? పెద్దయేడిచి నెత్తికొట్టుకున్నది మంగక్క.

ఇళ్లమధ్యే వుంటిమి,

రిపోర్టివ్వలేదూ?

అయ్యో! యివ్వకేం నాయనా ఇరుగుపొరుగువస్తే మొత్తుకుని రిపోర్టింపించాను వెనకవీధిలో వారూ వూళ్లోలేరుట వారిసొమ్ము పట్టాము వచ్చిగుర్తించమని పోలీసులు తీసికెళ్లారు తీరాచూస్తే అవిమనవిగాదు పరాయిసొమ్ము పరమాన్నమని అవి మావే అని తెచ్చుకునేదా మళ్లా మంగక్క గోడకుతలకొట్టుకుంటూ యేడిచింది.

మాఅన్న కేమీ తోచలేదు మంగక్కను నమ్మలేదుగానీ చేయగలిగిందే మీలేదని పించింది బీరువా చూపించింది మంగక్క తాళం పాడైంది చింతతోవచ్చేశాడన్న కథ పూర్తయితే వింతచేదు అది అబద్ధముకాదేమో అనచ్చు కాని మాఅన్నని వైజాగ్ బాంక్‌యేజెంటుగా బదిలీచేశారు, జాయినైనాడు అయిదేళ్లయింది కోమల అనే బాంక్‌క్లర్క్‌ను పెళ్లాడాడు కాని నగలేమీ పెట్టలేదు. ఆమె అడగనూలేదు నేను చూడవెళ్లాను నగల వ్యాపారి ఒకాయన పెద్దహోటల్లో బసచేశాడు మాఅన్నకు బాగా తెలిసినాయనే ఆయన మంచినగలు వచ్చాయి చూసిపొమ్మనీ పాతనగలిచ్చి తీసికోవచ్చనీ, రాళ్లు లేనినగలకు మజూరీ తగ్గిస్తామనీ, యాభై వేల విలువగల బంగారునగకొంటే వెయ్యి విలువగల బంగారం ఉచితంగా యివ్వబడుననీ ఆకర్షవంతంగా ఇన్విటేషన్సుకొట్టించి పంచాడు మాఅన్నకూ వదినకూ ఇన్విటేషన్స్ అందాయి మాఅన్న షాక్‌నించి తేరుకోలేదేమో మౌనంగానే వున్నాడు వదినలోనూ కదలికలేదు నేనే ఆకర్షణకు గురైనాను వెళ్ళిచూసివద్దామన్నాను ముగ్గురంకార్లో హోటల్‌కివెళ్లాము వింత అక్కడచూశాము బాగామెరుగు పెట్టబడి తళతళలాడే నగలుచూస్తుండగా మాఅమ్మ పెద్దనగలు కంటబడ్డాయి యేదో నగయిచ్చి ధరకట్టమని చెప్తూ మాఅన్న మాఅమ్మనగలను తిప్పితిప్పిచూశాడు, చెరిగిపోని అక్షరాలు కలువకొలను పద్మావతి అనేవి కంటబడ్డాయి అన్న ఎక్సైటైపోయి అడిగాడు,

ఇవి యెవరివైనా అమ్మారా శేఠజీ యేమనుకోకపోతే నగంధరకే అమ్మజూపారా దొంగసొమ్మా అనిగాదు నేనంటున్నది చాలా యిబ్బందిలో వున్నట్టు చెప్పుకున్నారా?,

అఫనుసాబ్ అప్పుడూ మేమిలాగే ఆవూరు వెళ్లాము విజయవాడ మంచిహోటల్లో దిగాము యిలాగే అయిదేళ్ళయింది అవితెచ్చినవారు కొత్తవికొనము ఇబ్బందుల్లోవున్నాము అప్పులు తీర్చాలి కూతురుపోయింది నగలెవరికి అనియేడ్చిందాయిల్లాలు మేము పాతబంగారం ధరచెల్లిస్తాము రాళ్లుతొలగించితూస్తాము అన్నాను అలాగే అలాగే అంటూ తొందరపడిందామె ఆమెతొందరపాటు చూసి అనుమానించాముగాని, లాభసాటిబేరం పెద్ద నగలు ప్యూర్‌గోల్డ్ అన్నాడు నవ్వు మొహంతో.

ఇంకేమైనా అమ్మారా?

అవేవో చిన్నవి మెషీన్‌మీదచేసినవి లేటెస్ట్‌డిజైన్లు వేయించాలని ఆబంగారం కరిగించేశాము.

అన్న వినోదం కోసం అమ్మినామె యెలావుంటుందని అడిగాడు శేర్ గుమాస్తా చిన్నవాడే నవ్వుతూ వర్ణించాడు.

పేరు మంగక్క అనిచెప్పాడు రికార్డు డిల్లీలో వుంచి చచ్చాముసార్ డేట్‌గూడా వున్నది అని రహస్యంగా అన్నాడు

రెండోవదిన చాలా సేపు గాజులు చూసింది. తనవి అరిగిపోయిమాసినగాజులు దూసియిచ్చింది రాళ్లూముత్యాలూ పగడలూ వున్నగాజులు రెండు యెన్నిక చేసుకున్నది నేను గాజులు రెండు చెవులకమ్మలు కంఠాభరణం మాచ్ చేపివున్నవి కొనుక్కున్నాను, చక్కగా బిల్‌రాసి యిచ్చాడు సేఠ్‌జీ లెక్క రాసి చూపాడు వదినకి.

కథా నిలయం
5243
శ్రీకాకుళం

ఇవి గూడా కరిగించలేదేం అనడిగాడు అన్న.

అవి చేయించాలంటే మజూరీ చాలా పెరిగింది సాబ్ ఆ నగషీవేరు చేతితో చేసినవిగదూ శ్రద్ధగా చేశారు అవిమాయ లేదు కరిగించే అవసరంలేదు బాగా మెరుగు పెట్టించాము మీకు కావాలా సాబ్ బంగారం ధర తగ్గింది తీసుకోండి మజూరీ తీసే స్తాను మీకోసం అని నవ్వాడు సేఠ్. వాటి వంకేచూస్తున్నారు కొనాలనివున్నదా? అని ఫ్రెండ్లీగా అడిగాడు సేఠ్.

నగల మీద పేర్లు అక్షరాలూ వుంటే చెరిపేయరా?

కొనేవారు అందగానే చెరిపేసి గోల్డ్‌పేటింగ్ చేయించి కావాలంటే కొనే వారి పేరు మెషీన్‌తో వ్రాయించియిస్తాము దొంగసొమ్ముకాదుగదా రికార్డున్నది.

అన్నకి షాక్ తగ్గలేదేమో యింకనగలు కొననేలేదు, మంగక్క పెద్దసైజు అబద్ధమే ఆడింది యేమీ చేయలేకపోయినా ననుకున్నాడేమో అని ముగించింది తార,

ఇదిమరీ పెద్దసైజు అబద్ధమోయీ బండిలోవిశద్దిదీని పెట్టా లిరా అని నవ్వారు శ్రోతలు.

వింతగాలిపేవీ. పర్టీచేసేవీ, హానిచేసేవీ మొదలైన అబద్ధాలన్నీ ఫ్రెండ్స్ తెచ్చినప్పుడల్లా బండిలో సద్దుతూనే వుంటారు.

మరీ బడింనిండిపోతే బండిలాక్కెళ్లా ప్రైలేస్‌లో కని పిస్తారు బండిమీద పేరు చూసి మరికొందరు స్త్రీలు తమ అను భవంలోని అబద్ధాలు తెల్లని సంచీలో నింపితెచ్చి ఆబండిల్లో వుంచి నవ్వుతారు.

చిన్నపిల్లలు గూడా తాము గ్రహించిన అబద్ధాలు తల్లి దండ్రులవీ, స్నేహితులవీ ప్యాకెట్‌లో నింపితెచ్చి బండిలోవేసి బండి లాగుతూ, నెట్టుతూ, గుజ్జాల్ని అదిలిస్తూ కనిపిస్తారు.